నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

కుత్బుల్లాపూర్: విద్యుత్ ఫీడర్ లైన్ల నిర్వహణ, క్యాపిటల్ వర్క్ నేపథ్యంలో శనివారం సరఫరాలో అంతరాయం కలుగనుందని పేట్‌బషీరాబాద్ ఏఈ ఓ ప్రకటనలో తెలిపారు. 11కేవీ జయరామ్‌నగర్ ఫీడర్ పరిధిలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జయరామ్‌నగర్, జేకేనగర్, రుక్మిణి ఎస్టేట్స్, శ్రీకృష్ణనగర్, గణేష్‌నగర్ కాలనీ, 11కేవీ దుర్గా ఎస్టేట్స్ ఫీడర్ పరిధిలో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు వెన్నెలగడ్డ, దుర్గా ఎస్టేట్స్, బౌద్ధనగర్, 11కేవీ పద్మానగర్ ఫీడర్ పరిధిలో రాఘవేంద్రకాలనీ, పద్మానగర్ ప్రాంతాల్లో, 11కేవీ బాలాజీ హాస్పిటల్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 12 నుంచి 12:30 గంటల వరకు రెనోవా ఆస్పత్రి లేన్, కాస్ హోల్ లేన్, హైటెన్షన్ రోడ్డు, అంగడిపేట్ ప్రాంతాల్లో, 11కేవీ వైష్ణవి ఎన్‌క్లేవ్ ఫీడర్ పరిధిలో ఉదయం 11 నుంచి 11:30 గంటల వరకు వైష్ణవి ఎన్‌క్లేవ్, వనమాస్ స్పేకర్, డీమార్ట్ వెనుక గల్లీ, హర్ష ఆస్పత్రి వెనుక గల్లీ, 11కేవీ గాయత్రినగర్ ఫీడర్ పరిధిలో గాయత్రినగర్, గోదావరి హోమ్స్, 11కేవీ బ్యాంక్ కాలనీ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 12 నుంచి ఒంటి గంట వరకు బ్యాంక్ కాలనీ, రాఘవేంద్రకాలనీ, వేంకటేశ్వరనగర్, హెచ్‌ఏఎల్ రాఘవేంద్ర కాలనీ, ఎం.ఎస్.రెడ్డినగర్, 11కేవీ రామరాజునగర్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 2 గంటల వరకు రామరాజునగర్, గ్రీన్‌పార్క్, మై ఫ్రెండ్స్ సర్కిల్ హోటల్ ప్రాంతం, 11కేజీ జీడిమెట్ల ఫీడర్ పరిధిలో జీడిమెట్ల గ్రామం, ప్రధాన రోడ్డు, పిస్తా హౌస్, మెడ్ వన్ ఆస్పత్రి ప్రాంతాల్లో సరఫరా ఉండదని ఏఈ పేర్కొన్నారు.

చింతల్: విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఆయా సబ్ స్టేషన్ల పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు బోయిన్‌పల్లి ఏడీఈ శ్రీకాంత్ ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు 33/11 కేవీ బోయిన్‌పల్లి సబ్ స్టేషన్ పైపులైన్ ఫీడర్ పరిధిలో బాలానగర్ రైల్వే ట్రాక్, బాలానగర్ వెజిటేబుల్ మార్కెట్, శోభన కాలనీ, శోభన కాలనీ సమీప గల్లీలు, ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విమల్ (ఇండియన్ ఎయిర్ ఫోర్స్) ఫీడర్ పరిధిలో సంతోషిమాత టెంపుల్, సంతోషిమాత టెంపుల్ పైపులైన్ రోడ్డు, రాములు పిటి బస్తీ, మొక్కపాటి టవర్స్, బొందల గడ్డ పిటి, అన్నపూర్ణ ఎస్టేట్స్ తదితర ప్రాంతాలు, గౌతమ్ నగర్ ఫీడర్ పరిధిలో ఓల్డ్ ఎయిర్ పోర్ట్ రోడ్డు, గౌతమ్ నగర్, నాగార్జున కాలనీ, ఎస్ ఎస్ కే స్కూల్ లైన్, సాయినాథ్ నగర్, మహాతనగర్ తదితర ప్రాంతాలు, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు తిరుమలగిరి సబ్ స్టేషన్ కన్నాజిగూడ ఫీడర్ పరిధిలో తిరుమల నగర్, గ్రీన్ ఫీల్డ్స్ కాలనీ, కన్నాజిగూడ బస్తీ, సాయిసాగర్ రెసిడెన్సీ, సాయి నగర్ కాలనీ తదితర ప్రాంతాలలో విద్యుత్తు లైన్ల మరమ్మతుల కారణంగా సరఫరా నిలిపివేస్తున్నామని, వినియోగదారులు సహకరించాలని ఏడీఈ పేర్కొన్నారు.

కుత్బుల్లాపూర్: ఏబీ స్విచ్ రెక్టిఫికేషన్, సమ్మర్ యాక్షన్ ప్లాన్, పీఎంఐ, డీసీ వర్క్‌ల నేపథ్యంలో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని కొంపల్లి ఏఈ కృష్ణ ఓ ప్రకటనలో తెలిపారు. 11కేవీ బహదూర్‌పల్లి ఇందిరమ్మ కాలనీ ఫీడర్ పరిధిలో ఉదయం 11 నుంచి 11:30 గంటల వరకు, తిరిగి మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు, 11కేవీ గాగిల్లాపూర్ ఫీడర్ పరిధిలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, 11కేవీ సుందర్ ఆశ్రమం ఫీడర్ పరిధిలో ఉదయం 11 నుంచి 11:30 గంటల వరకు, 11కేవీ గండిమైసమ్మ ఫీడర్ పరిధిలో ఉదయం 11:30 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, 11కేవీ దూలపల్లి ఇండోఫ్యాబ్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 12 నుంచి 12:30 గంటల వరకు, 11కేవీ సూరారం రాజీవ్ గృహకల్ప ఫీడర్ పరిధిలో ఉదయం 10:30 నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అవాంతరాలు ఏర్పడనున్నాయని, వినియోగదారులు సహకరించాలని ఏఈ కోరారు.

మౌలిక వసతులు కల్పించాలి



నిజాంపేట్ : మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సాబేర్ అలీని శుక్రవారం రాజీవ్ గృహకల్ప కాలనీ వాసులు కలిసి తమ కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని వినతిపత్రం అందజేశారు. రాజీవ్ గృహకల్ప కాలనీలోని బ్లాక్ నెంబర్ 73,75 డ్రైనేజీ సమస్య, అలాగే అంబేడ్కర్ స్టాచ్ నుంచి 55వ బ్లాక్ వరకు సీసీ రోడ్లు ఏర్పాటు చేయాలని కోరారు. కమిషనర్ సానుకూలంగా స్పందించి ఈ సమస్యలను పరిశీలించి పనులు మొదలు పెట్టాలని ఏఈ ప్రవీణ్ కుమార్‌కు సూచించారు. ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ దీపావళి పండుగ అయిన వెవెంటనే పనులు మొదలు పెడతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సేవలాల్‌సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామచంద్రనాయక్, ప్రకాష్, రాణి, రాష్ట్ర అఖిల భారత దోభి సంఘం మహిళా అధ్యక్షురాలు పెద్దలంక నవ్య, ఆంజనేయులు, సూరిబాబు లక్ష్మి, జగదంబ, తులసి, భారతి తదితరులు పాల్గొన్నారు.



హాజరైన భక్తులు

ధర్మ విజయ యాత్రకు ఘన స్వాగతం

- పాల్గొన్న ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే వివేకానంద్
- పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు

కుత్బుల్లాపూర్: శృంగేరి పీఠం జగద్గురువులువిధుశేఖర్ భారతి స్వామి ధర్మ విజయయాత్ర చేపట్టడం సంతోషంగా ఉందని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. ధర్మ విజయ యాత్ర శుక్రవారం నియోజకవర్గంలోని కొంపల్లి ఎన్సీఎల్ కాలనీకి చేరుకుంది. స్వాగత సేవ కార్యక్రమానికి ఎంపీ రాజేందర్, ఎమ్మెల్యే వివేకానంద్ హాజరయ్యారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో రాచర్ల హైందవి, రవిచంద్ర శర్మ తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీ ఈటల రాజేందర్



కుటుంబ సమేతంగా హాజరైన ఎమ్మెల్యే వివేకానంద్

దాడిపై ఎమ్మార్పీఎస్ నాయకుల నిరసన

నిజాంపేట్ : సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్.గవాయిపై జరిగిన దాడిని ఖండిస్తూ శుక్రవారం బాచుపల్లి మండలం కార్యాలయం ముందు ఎమ్మార్పీస్, ఎంఎస్పీ నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధికార ప్రతినిధి సిల్వర్ శ్రీనివాస్ మాదిగ మాట్లాడుతూ.. న్యాయమూర్తి బి.ఆర్.గవాయిపై దాడి చేసిన న్యాయవాది రాకేష్ కిషోర్‌ను వెంటనే అరెస్టు చేయాలన్నారు. కార్యక్రమంలో ముత్యపాగ శ్రీనివాస్, రాసమల్ల యాదగిరి, బోరు రవి, మట్ట నరసింహులు, నడిమిదొడ్డి సలోమి, ఏసు మాదిగ పాల్గొన్నారు.

ట్రాఫిక్ కానిస్టేబుల్‌కు సత్కారం

సుభాష్‌నగర్: క్షణాల్లో ఓ వ్యక్తి ప్రాణాలు కాపాడటం అభినందనీయమని ఎస్పీఆర్ ట్రస్టు చైర్మన్ సొంటిరెడ్డి పున్నారెడ్డి అన్నారు.. ఈ నెల 15న సూరారం చౌరస్తాలో ఓ ద్విచక్ర వాహన దారుడు అదుపుతప్పి పక్కనే ఉన్న ఆర్టీసీ బస్సు క్రింద మధ్యలో పడిపోయాడు. అక్కడే విధులు నిర్వహిస్తున్న జీడిమెట్ల ట్రాఫిక్ మార్షల్ కట్టబోయిన శివకుమార్ క్షణాల్లో ఆ వ్యక్తిని కాపాడాడు. దీంతో ఎస్పీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం జీడిమెట్ల ట్రాఫిక్ సీఐ నరసింహారావు సమక్షంలో శివకుమార్‌ను సన్మానినంచారు.

అయ్యప్ప స్వాములకు భిక్ష

కుత్బుల్లాపూర్/నిజాంపేట్: అయ్యప్ప మాలాదారులకు భిక్ష ఏర్పాటు చేయడం ఎంతో పుణ్యాన్ని ఇస్తుందని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. నిజాంపేట్‌లోని భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవాలయంలో ఏనుగుల మాధవ రెడ్డి, ఏనుగుల శ్రీకాంత్ రెడ్డి, ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదానం కార్యక్రమానికి శ్రీశైలంగౌడ్ ముఖ్య అధిధిగా పాల్గొన్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆయన అయ్యప్ప భిక్ష వడ్డించారు. అరుణ్ గురుస్వామి ఆధ్వర్యంలో జరిగిన పూజా కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బుచ్చి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, జెమ్మి దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.



పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్

పోలీసులు అప్రమత్తంగా ఉండాలి



సుభాష్‌నగర్: బీసీ రిజర్వేషన్ల విషయమై శనివారం తలపెట్టనున్న బందులో భాగంగా ఎలాంటి అవాంచనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు అప్రమత్తంగా ఉండాలని మేడ్చల్ ఏసీపీ శంకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం సూరారం పోలీస్ స్టేషన్‌లో సిబ్బందితో సమావేశమయ్యారు. బందులో భాగంగా ఎలాంటి గొడవలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఈనెల 21న పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా వారం రోజులపాటు పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న స్కూళ్లు, కాలేజీలలో అవేర్నెస్ కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.

ఎరుకల సంఘం ఆధ్వర్యంలో 'అలయ్ బలయ్'

నిజాంపేట్ : తెలంగాణ సంప్రదాయాలను ప్రతిబింబించే అలయ్ బలయ్ కార్యక్రమం శుక్రవారం ఎరుకల సంఘం అంగడి మల్లేష్ ఆధ్వర్యంలో బాచుపల్లిలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి డాక్టర్ మల్లారెడ్డి, కుర్ర సత్యనారాయణ, రాష్ట్ర అధ్యక్షులు రాములన్న, దాసరి శ్యామ్‌రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సోదర భావాన్ని పెంపొందించే వేడుక అలయ్ బలయ్ అని అన్నారు.



దూలపల్లి ఫారెస్ట్ అకాడమిలో రాష్ట్రస్థాయి క్రీడలు ప్రారంభం

సాక్షి, హైదరాబాద్ : దూలపల్లి ఫారెస్ట్ అకాడమీలో అటవీ సిబ్బంది రాష్ట్ర స్థాయి క్రీడలు ప్రారంభమయ్యాయి.ఈ పోటీలకు ముఖ్య అతిథిగా భారత షూటర్ ఇషాసింగ్ హాజరయ్యారు. అన్ని జోన్లకు సంబంధించిన ఆటగాళ్ల మార్చ్ ఫాస్ట్ నిర్వహించి అటవీ శాఖ వన్యప్రాణి ప్రధాన సంరక్షణాధికారి(వైల్డ్ లైఫ్ చీఫ్) ఏలూ సింగ్ మేరు గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన జ్యోతి వెలిగించి పోటీలను ప్రారంభించి మాట్లాడారు. చిన్న వయసులోనే ఈషా సింగ్ అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణకు గౌరవం తెచ్చిన యువ క్రీడాకారిణిగా అందరికీ ఆదర్శంగా నిలిచారన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన ఇషాసింగ్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వన మహోత్సవంలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. పోటీల్లో రాష్ట్ర వ్యాప్తంగా 7 జోన్ల నుంచి 750 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో సీసీఎఫ్‌లు శర్వణన్, రామలింగం, ప్రియాంక వర్గీస్, ప్రభాకర్, భీమానాయక్, అకాడమీ డైరెక్టర్ ఎస్‌జే ఆశ పాల్గొన్నారు.

కార్మికుల శ్రేయస్సే ధ్యేయం

కుత్బుల్లాపూర్: కార్మికుల హక్కుల సాధనకు కృషి చేస్తున్నాని ఐఎన్‌టీయూసీ రాష్ట్ర నాయకుడు ముద్దాపురం మదన్‌గౌడ్ అన్నారు. డాక్టర్ రెడ్డీస్ లాబొరేటరీస్ కార్మికులకు శుక్రవారం నూతన వేతన ఒప్పందం జరిగింది. ఈ సందర్భంగా మదన్‌గౌడ్ మాట్లాడుతూ.. కార్మికులకు రూ.10వేల వేతనం పెంచడంతో పాటు గుడ్‌విల్ కింద రూ.వెయ్యి ఇవ్వడం జరిగిందన్నారు. మూడు జతల యూనిఫామ్, జత సేఫ్టీ షూస్ ఇచ్చేందుకు యాజమాన్యం అంగీకరించిందన్నారు.